క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బోనకల్: మండలంలోని చిన్నబీరువల్లి గ్రామంలో సంగేపు బాబూరావు ఇటీవల అనారోగ్యాని గురైయ్యాడు. ఆపరేషన్ జరగ డంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసు కోగా.. వైద్య ఖర్చుల నిమిత్తం అతనికి రూ.17,500 మంజూరైంది. ఆ చెక్కును కాంగ్రె స్ పార్టీ నాయకులు బాలరాజు, వెంకట్రావు, శివాజి, సంజీవ్‌రావు తదితరులు అందజేశారు.

వృద్ధులు, దివ్యాంగులకు రగ్గుల పంపిణీ



అంబేడ్కర్ నగర్‌లో దివ్యాంగురాలికి రగ్గు అందిస్తున్న దృశ్యం

కల్లూరు: స్థానిక అంబేడ్కర్ నగర్‌లో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు, దివ్యాంగు లకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు మాట్లా డుతూ.. స్ఫూర్తి ఫౌండేషన్ ఇలాంటి కార్యక్ర మాలు నిర్వహిస్తూ తమదైన సేవలు అం దిస్తుందన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి డీపీఆర్‌ఓ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శ్యామ్, ప్రసాద్, బాబూరావు, అబ్రహం, రామ కృష్ణ, విశ్వనాథం, సిల్వరాజు పాల్గొన్నారు.

నిత్యావసరాలు..

చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామంలోని ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద శెట్టిపోగు ఏసు కుటుంబానికి 'ఆకలి అందరిది' గ్రూపు సభ్యు లు బుధవారం నిత్యావసర వస్తువులు, దుస్తు లు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుం బాలకు ప్రతి ఒక్కరూ చేయూతను అందిం చాలని తెలిపారు. దీంతో గ్రూపు సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

ఆర్థిక సాయం..

నిరుపేద కుటుంబానికి గౌసుద్దీన్..



నిరుపేద కుటుంబానికి వస్తువులు వితరణగా అందజేస్తున్న గౌసుద్దీన్

కారేపల్లి: కారేపల్లిలోని బీసీ కాలనీకి చెందిన నిరుపేద ముస్లిం కుటుంబం యాకూబ్ పాషా కుమార్తె వివాహం సందర్భంగా.. కారేపల్లి మాజీ వార్డు సభ్యులు, సామాజిక సేవకుడు షేక్ గౌసుద్దీన్ రూ.11వేలు వెచ్చించి, డ్రెస్సింగ్ టేబుల్, రైస్‌కుక్కర్, దివాన్‌కాట్, కుర్చీలను బుధవారం వితరణగా అందజేశారు. కార్యక్ర మంలో సద్దాంహుస్సేన్, వాహెద్, ఫిరోజ్, సాం బ, ముస్తాక్, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

గీత కార్మికుడికి..

బోనకల్: మండలంలోని మోటమర్రి గ్రామం లో గీత కార్మికుడు మంద తిరపతిరావు ఇటీ వల తాటిచెట్టు మీద నుంచి ప్రమాదవశాత్తు కిందపడి వెన్నుముకకు గాయమైంది. విష యం తెలుసుకున్న జాగృతి ఫౌండేషన్ చైర్మన్ కేసగాని రాజశేఖర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అం దించారు. కార్యక్రమంలో వెంకన్న, దుర్గాప్ర సాద్, నాగేశ్వరరావు, శరత్, వాసు, నాగేశ్వర రావు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

మధిర: మధిర పట్టణంలోని మదర్ థెరిస్సా సేవాసదనంలో మానసిక దివ్యాంగులకు బుధ వారం అన్నదానం చేశారు. ఎన్టీఆర్ జిల్లా కం చికచర్లకు చెందిన కొమ్మినేని మాధవి, రవిచం ద్ర దంపతుల కుమార్తె పూర్ణిక పుట్టినరోజు సం దర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాసదనం నిర్వాహకురాలు నల్లపు స్వర్ణలత మాట్లాడుతూ.. దివ్యంగులపై ప్రతీ ఒక్కరూ ప్రేమ ఆప్యాయత కలిగి ఉండా లన్నారు. సమాజ సేవకు కృషి చేస్తున్న దాత లకు కృతజ్ఞతలు తెలిపారు.

నిస్వార్థపరుడు సామ్యానాయక్

కారేపల్లి: పేదల పక్షాన నిలబడిన నిస్వార్థప రుడు సామ్యానాయక్ అని సీపీఎం జిల్లా కార్య దర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు సోమయ్య పేర్కొన్నారు. సామ్యాతండాకు చెం దిన సొసైటీ మాజీ చైర్మన్ సామ్యానాయక్ (92) సోమవారం అనారోగ్యంతో మృతి చెంద గా.. ఆయన అంత్యక్రియలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కృష్ణ, సత్యనారాయణ, నాగేశ్వరరావు, నరేం ద్ర, రామారావు, బన్సీలాల్ పాల్గొన్నారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా సంబ రాలను నింపింది. మూడురోజుల పాటు ప్రజలు ఆనందోత్సాహాల నడుమ సంప్ర దాయ పద్ధతుల్లో పండుగ వేడుకలను జరుపుకున్నారు. మగువలు ముగ్గులు, బొమ్మల కొలువులు, గొబ్బెమ్మలతో సందడి చేయగా.. పిల్లలు, యువత ఆనందంగా గాలి పతంగులు ఎగువేశారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు పిల్లలను ఆకట్టుకున్నాయి. భక్తులు పలు దేవాలయాల్లో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎర్రుపాలెం: తక్కెళ్లపాడులో శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ముగ్గులు వేస్తున్న మహిళలు



తల్లాడ: కుర్నవల్లిలో బహుమతులు అందజేస్తున్న ఐద్వా నాయకులు



మధిర: ముగ్గుల పోటీలను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ మల్లాది వాసు, తదితరులు



ముదిగొండ: ముగ్గుకి రంగులు అద్దుతున్న మహిళలు



సత్తుపల్లిలో బొమ్మల కొలువు వద్ద చిన్నారులతో



బోనకల్: ముష్టికుంట్లలో..



చింతకాని: నాగులవంచలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై నాగుల్‌మీరా



ఏన్కూరు: గంగిరెద్దులు ఆడిస్తున్న దృశ్యం



సత్తుపల్లిటౌన్: ముగ్గులు వేస్తున్న మహిళలు



కారేపల్లి: బహుమతులు అందజేస్తున్న వెంకిట్యాతండా ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



ఏన్కూరులో..



కల్లూరు: జీడీబీపల్లిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ వెంకట పుల్లయ్య

అర్హులనే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలి



చింతకాని: మాట్లాడుతున్న డీపీఓ ఆశాలత

చింతకాని: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు పథకాలకు అర్హులనే లబ్ధిదారు లుగా ఎంపిక చేయాలని మండల ప్రత్యేకాధికారి, డీపీఓ ఆశాలత సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు అర్హుల ఎంపికపై బుధవారం ఆమె అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగు ణంగా లబ్ధిదారులను గుర్తించాలని, సర్వే ద్వారా ఎంపిక చేశాక జాబితాలను గ్రామసభల్లో ప్రదర్శిం చాలని చెప్పారు. ఈనెల 21వ తేదీనాటికి సర్వే పూర్తిచేసి ఆతర్వాత గ్రామసభలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కార్యక్ర మంలో ఎంపీడీఓ రామయ్య, తహసీల్దార్ కూర పాటి అనంతరాజు, ఏఓ మానస, ఎంపీఓ పర్వీన్ కై సర్, ఏపీఓ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

● బోనకల్: మండల కేంద్రంలోని రైతువేదికలో సంక్షేమ పథకాల అమలుపై నిర్వహించిన అవ గాహన కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ విజయబాస్కర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్ర మంలో తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీఓ రమాదేవి, ఎంపీఓ శాస్త్రి, ఏఓ వినయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు గ్రామం లోని రైతు వేదికలో నిర్వహించిన సమీక్ష సమావేశం లో మండల ప్రత్యేకాధికారి అలీమ్ మాట్లాడారు. అర్హులకు సంక్షేమ పథకాలను చేర్చాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీఓ సురేందర్, ఏఓ శివసాయి, ఎంపీఈఓ శ్రీలక్ష్మి, ఈజీఎస్ ఏపీఓ నాగరాజు, ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృ ష్ణశ్రీ, ఏపీఎం హరినారాయణ, పంచాయతీ కార్యద ర్శులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

● వేంసూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకం గా అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలపై బుధవారం మండలస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. నాలుగు పథకాల గురించి అధికారులు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఏ రాజు, ఏఓ రాంమోహన్, కాంగ్రె స్ నాయకులు పాల్గొన్నారు.

● తల్లాడ: తల్లాడ రైతువేదికలో బుధవారం నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ వనజ, ఎంపీఓ శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. లబ్ధి దారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని ఎవరూ ఆం దోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమా వేశంలో ఏఓ ఎండి.తాజుద్దీన్, ఏపీఓ కోటయ్య, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పకడ్బందీగా సర్వే చేయాలి



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ

వైరా: వైరాలోని రైతు వేదిక భవనంలో ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శు లు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ పాల్గొని పలు సూచనలు చేశారు. నిజమైన లబ్ధిదారుడికి అన్యాయం జరగకుండా సర్వే నిర్వహించాల న్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వేణు, ఎంపీ డీఓ సరస్వతి, ఏపీఓ అనురాధ, ఏఓ మం జుఖాన్ తదితరులు పాల్గొన్నారు.



తల్లాడ: సమావేశంలో పాల్గొన్న ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంపీఓ తదితరులు

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

ముదిగొండ: మండలంలోని అమ్మపేటలో బుధవారం రాత్రి దివంగత మాజీ సీఎం ఎన్టీ ఆర్ విగ్రహాన్ని టీడీపీ జాతీయ నాయకులు, జిల్లా, మండల నాయకులు ఆవిష్కరించారు. అమ్మపేటలో రవికిరణ్, నవీన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు విగ్రహాన్ని ఆవిష్కరిం చి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చింటు, వెంకట్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సాంబశివారెడ్డికి సత్కారం



భీమవరంలో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సాంబశివారెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శీలం సాంబశివారెడ్డిని అఖిలపక్ష పార్టీల నాయ కులు శాలువాలతో సత్కరించారు. ఈ సంద ర్భంగా పలు వురు మాట్లాడుతూ.. ఇటీవల భాధ్యతలు చేపట్టి స్వగ్రామం భీమవరం గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉం దని నాయకులు అన్నారు. కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, పూర్ణచంద్రా రెడ్డి, కృష్ణారావు, సీపీఎం నాయకులు వీరయ్య, పెద్ద కోటేశ్వరరావు, హనుమంతురావు, టీడీపీ నాయకుడు కటుంబరావు, బీజేపీ నాయకుడు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సన్మానం..

మండలంలోని రాజులదేవరపాడు గ్రామంలో ఇటీవల ఉద్యోగాలు పొందిన 16మందిని స్థానిక రామాలయం కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సం దర్భంగా గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మం డలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లా డుతూ.. ఉద్యోగాలు సాధించి ఊరికి పేరు తెచ్చిన వారందరూ అభినందనీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బం డారు నరసింహారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, ప్రవల్లిక, రామాలయ కమిటీ చైర్మన్ పాశం రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



సీతంపేటలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చింతకాని: మండలంలోని సీతంపేట గ్రామం లో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, నం దిని ఫొటోలతో రూపొందించిన క్యాలెండర్లను పార్టీ నాయకులు మంగళవారం ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆళ్ల రవీందర్, మాజీ ఎంపీటీసీ సభ్యు లు నారపోగు యాకోబు, పార్టీ నాయకులు వెగ్గళం పాండురంగాచారి, కొత్తపల్లి బస్వయ్య, కంచర్ల సైదులు, సారిక బాబు, కాంపాటి వెంక టేశ్వర్లు, చంద్రకాని రాంబాబు, మేడ రాంప్ర సాద్, బూర బ్రహ్మం, రామారావు, నారపోగు అశోక్, పణితి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయి..



సాలెబంజరలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పీఓడబ్ల్యూ నాయకులు

కొణిజర్ల: క్రీడల వల్ల యువతీ యువకుల మధ్య స్నేహ బాంధవ్యాలు పెరుగుతాయని పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు కోలా స్వప్న అన్నారు. సంక్రాం తి పర్వదినాన్ని పురస్కరించుకుని సాలెబంజరలో నిర్వహించిన మహిళా క్రీడలను మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. నేడు దేశంలో, రాష్ట్రంలో విద్య వ్యాపార వస్తువుగా మారడం వల్ల క్రీడలకు ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. నాయకులు ఖాసీమ్, స్మరణ, పవన్, అలేఖ్య, సరిత పాల్గొన్నారు.

కారేపల్లిలో క్రికెట్ పోటీలు..

కారేపల్లి: కారేపల్లి అంబేడ్కర్ నగర్ యూత్ ఆధ్వ ర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో.. మూడు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ఆసక్తికరంగా కొనసాగింది. లీగ్ దశలో జరిగిన క్రికెట్‌టోర్నమెంట్‌లో బొక్కలతండా టైగర్స్, టేకులతండా లయన్స్ జట్లు తలపడగగా 5పరుగుల తేడాతో బొక్కలతండా టైగర్స్ జట్టు విజయం సాధించింది. అనంతరం అంబేడ్కర్ యూత్, రైల్వే కాలనీ యూత్ జట్లు తలపడగగా.. 10పరుగుల తేడాతో అంబేడ్కర్ యూత్ విజయం సాధించింది. దీంతో పాటు, కారేపల్లి బస్టాండ్ సెం టర్ యూత్, భారత్‌నగర్ యూత్ జట్లు తలపడగ గా.. ఒక పరుగుతో భారత్ నగర్ యూత్ జట్టు గెలిచింది. ఇదిలా ఉండగా.. గురువారం నుంచి క్వార్టర్ ఫైనల్, సెమీ ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించి, ఆదివారం ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులతో పాటు, షీల్డు అందజేయ నున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఘనంగా మకర జ్యోతి దర్శనం

వైరా/వైరారూరల్: మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వైరా శాంతినగర్‌లోని శ్రీ హరి హర సుత అయ్యప్ప క్షేత్రంలో మంగళవారం సాయంత్రం మకర జ్యోతి దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల జయ, జయ ధ్వానాల మధ్య, అయ్యప్ప మాలధా రులు, గురు స్వాముల శరణుఘోషల సందడిలో ప్రధాన పూజారి తీర్థం రామకృష్ణ శర్మ మకర జ్యోతిని వెలిగించి భక్తులకు చూపించారు. ఈ సంద ర్భంగా స్వామికి అలంకరించే స్వర్ణాభరణాల పెట్టెను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మోసుకొచ్చి స్వామికి అలంకరించారు. అదే విధం గా వైరారూరల్ మండలంలోని గొల్లపూడి గ్రామ శివారులోని పులిగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన నరసింహస్వామి వివాహాన్ని తిలకించారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటకృష్ణ, గురు స్వాములు, భక్తులు, హరినాథ్, సైదా, రామారావు, అశోక్, శ్రీను, కొండలు, రామారావు పాల్గొన్నారు.



వైరా: మకర జ్యోతి వెలిగిస్తున్న అర్చకులు

శ్రీగోదాదేవి-శ్రీరంగనాథస్వామి కల్యాణం ..

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడులో కొలువైన శ్రీవిజయ కోదండరామ స్వామి ఆల యంలో మంగళవారం ధనుర్మాసం ముగింపు సందర్భంగా శ్రీగోదాదేవి – శ్రీరంగనాథస్వామి వార్ల కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు వేదాం తం రాధాకృష్ణమాచార్యులు నిర్వహించారు. భక్తులు కన్నులపండువగా తిలకించారు. అర్చ కులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

డిప్యూటీ సీఎం పర్యటన



భట్టికి వినతిపత్రం అందజేస్తున్న అర్చకులు, భక్తులు

ముదిగొండ: మండలంలోని పలు గ్రామాల్లో మంగ ళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. మండలంలోని వల్లాపురం, ముదిగొండ, వెంకటాపురం గ్రామాల్లో ముగ్గుల పోటీలను తిలకించారు. అనంతరం మాజీ జెడ్పీటీ సీ సభ్యుడు నాగేశ్వరరావు నివాసంలో కార్యకర్తలు, నాయకులు సంక్రాంతి శుభాంకాక్షలు తెలిపారు. అనంతరం పలువురిని పరామర్శించారు. ముదిగొండలోని లక్ష్మీనరసింహాస్వామి గుట్టను అభివృద్ధి చేయాలని అర్చకులు రొంపిచర్ల యగ్నేశ్వ ర్, భక్తులు వినతిపత్రం అందించగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్య క్షుడు కంభం వీరభద్రాన్ని భట్టివిక్రమార్క మంగళ వారం పరామర్శించారు. వీరభద్రం ఇటీవల హైద రాబాద్ అపోలో హాస్పిటల్‌లో బ్రెయిన్ సర్జరీ చేయించుకోగా.. కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కల్లూరురూరల్: మండలంలోని చిన్నకోరుకొండి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1999 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇరవైఐదు సంవత్స రాల తర్వాత పాఠశాలలో కలుసుకొని ఒకరినొకరు పలకరించుకున్నారు. అలనాటి మధుర జ్ఞాప కాలను నెమరువేసుకున్నారు. అనంతరం సహపం క్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.



పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న యూటీఎఫ్ నాయకులు

బోనకల్: త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించు కోవాలని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ బుధవారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించి మాట్లా డారు. ప్రభుత్వం విద్యారంగ పరిరక్షణ, ఉపా ధ్యాయ సమస్యల సాధనకై నిరంతరం శ్రమిస్తున్న నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బానోత్ రమేష్, అప్పారావు, లవకుశ తదితరులు పాల్గొన్నారు.

నల్లచట్టాలను రద్దు చేయాలి



గొల్లెనపాడులో రైతు దీక్ష చేస్తున్న నాయకులు

వైరారూరల్: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నల్ల చట్టాలను రద్దు చేసి రైతులకు గిట్టు బాటు ధర కల్పించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం మండ లంలోని గొల్లెనపాడు గ్రామంలో రైతునేత దల్లె వాల్‌కు మద్దతుగా రైతు దీక్ష చేపట్టి మాట్లాడారు. రైతులకై దీక్షచేస్తున్న దల్లేవాల్‌కు ఎద్దైన జరిగితే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్రం హామీఇచ్చి కాలయాపన చేస్తుందన్నారు. దీక్షలో వెంకటనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రాజా, ప్రసాద్, రాజేంద్రప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.